# సూర్యాపేటలో 73శాతం పోలింగ్

- సూర్యాపేట నియోజకవర్గంలో ప్రశాంతంగా పార్లమెంట్ పోలింగ్
- అసెంబ్లీ ఎన్నికల కంటే 8 శాతం తగ్గిన పోలింగ్
- అక్కడక్కడా ఈవీఎంలు మొరాయించడంతో ఆలస్యంగా ప్రారంభం
- పోలింగ్ కేంద్రాల వద్ద బారులు దీరిన ఓటర్లు
- అత్యధికంగా ఓటేసిన యువకులు, మహిళలు

సూర్యాపేట, మే 13 : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేట నియోజవర్గంలో 73 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో మొత్తం 2,44,116 మంది ఓటర్లు ఉండగా 1,78,214 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదు కాగా ఈ సారి 8 శాతం వరకు ఓటింగ్ తగ్గింది. జిల్లాలో వారం రోజులుగా దాదాపు 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుండగా ఓటర్లు ఓటు వేయడానికి వస్తారా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ సోమవారం ఉదయం నుంచి వాతావరణం చల్లబడంతో ప్రజలు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు దీరారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 1,44,527 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాదాపు 59.20 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటల వరకు 10.55 శాతం, 11 గంటల వరకు 26.90 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 48.65 శాతం, మధ్యాహ్నం 3 గంటల వరకు 59.20 శాతం పోలింగ్ నమోదైంది. సాయత్రం 5 గంటల వరకు 68.95 శాతం పోలింగ్ నమోదు కాగా పోలింగ్ ముగిసే సమయానికి 73 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ఓటు వేసిన ప్రముఖులు

మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సూర్యాపేటలోని 95వ పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ ప్రియాంక 66వ పోలింగ్ బూత్‌లో ఓటు వేయగా ఎస్పీ రాహుల్ హెగ్డే, ట్రైనీ ఐపీఎస్ రాజేశ్ ఈనా తాళ్లగడ్డలోని 50వ పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. రాజ్యసభ మాజీ సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ దంపతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వేదాసు వెంకయ్య, సంకినేని వెంకటేశ్వర్‌రావు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల పరిధిలో 1201 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు సూర్యాపేట కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. నాలుగు నియోజక వర్గాలకు వేరు వేరుగా టీవీలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల పుటేజీలను, వెబ్ క్యాస్టింగ్‌ను పరిశీలించారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే పోలింగ్ సరళిని పరిశీలించి క్షేత్ర స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. సాధారణ పరిశీలకులు మనోజ్‌కుమార్, మాణిక్యరావు సూర్యవంశీ, జిల్లాఅదనపు కలెక్టర్ ప్రియాంక జిల్లాలో పోలింగ్ సరళిని వెబ్‌క్యాస్ట్ కంట్రోల్ రూంలో పరిశీలించారు.

### తుంగతుర్తి నియోజకవర్గంలో

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజక వర్గం వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఉదయం 11 గంటల వరకు మందకొడిగా సాగింది. ఆ తర్వాత ఊపందుకుంది. ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు దీరారు. యువత పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు, మహిళలు ఎక్కువ సంఖ్యలో ఓటు వేయడానికి తరలి వచ్చారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

### మొరాయించిన ఈవీఎంలు

ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభం కాగానే తిరుమలగిరి మండలం తొండ గ్రామ పాఠశాలలోని 304 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించింది. దాంతో రిజర్వ్‌లో ఉన్న మరో ఈవీఎంను ఏర్పాటు చేశారు. తుంగతుర్తి జడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించటంతో పోలింగ్ 20 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది. జాజిరెడ్డిగూడం, పర్సాయిపల్లి పోలింగ్ కేంద్రాల్లోనూ ఈవీఎంలు మొరాయించడంతో 30 నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది.

### భారీగా పోలింగ్

నియోజక వర్గం వ్యాప్తంగా ఉదయం 9 గంటల వరకు 10.65 శాతం పోలింగ్ నమోదు కాగా 11 గంటల వరకు 29.98 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 49.19 శాతం, 4 గంటల వరకు 62.36 శాతం, 5 గంటల వరకు 71.30 శాతం పోలింగ్ నమోదైంది.

### ఓటు వేసిన ప్రముఖులు

తుంగతుర్తి : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు ఓటు వేశారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, తన సతీమణి కమలతో కలిసి తిరుమలగిరి మండలం మాలిపురంలోని 308 పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాంగటి అనసూయారాములు అనంతారంలోని 309 బూత్‌లో ఓవేశారు.అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో ఎమ్మెల్యే మందుల సామేల్ దంపతులు, శాలిగౌరారం మండలం బాలిశెట్టిగూడెంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామంలో సూర్యాపేట జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జా దీపికాయుగంధర్‌రావు, మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### హుజూర్‌నగర్‌లో 76.30 శాతం పోలింగ్

నేరేడుచర్ల : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా చిన్న చిన్న ఘటనల మినహా ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, 7 మండలాల్లోని 308 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. నియోజకవర్గంలో మొత్తం 2,51,444 మంది ఓటర్లు ఉండగా 1,91,843 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 93,951 మంది, మహిళలు 97,884 ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 76.30 శాతం పోలింగ్ నమోదైంది.

### మందకొడిగా ప్రారంభం

ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైనప్పటికీ మందకొడిగా సాగింది. ఆ తర్వాత ఊపందుకుంది. నేరేడుచర్ల మండలంలోని కల్లూరు గ్రామంలో 10వ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ ఉదయం 8:40కు ప్రారంభమైంది. పెంచికల్‌దిన్నలోని 13వ బూత్‌లో 20 నిమిషాలు ఈవీఎం మోరాయించాయి. ఫత్తెపురంలోని 17వ బూత్‌లో సరైన లైటింగ్ సౌకర్యం లేక వృద్ధులు ఇబ్బంది పడ్డారు. పాలకవీడు మండలంలోని శూన్యపహడ్ గ్రామంలోని 53వ పోలింగ్ బూత్‌లో పోలింగ్ ప్రారంభానికి ముందు నిర్వహించిన మాక్ పోలింగ్‌లో ఏజెంట్లు తమ గుర్తులకు ఓటు వేయగా అన్నీ నోటాకు నమోదు కావడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల అధికారి ఈవీఎంను సరి చేసి పోలింగ్‌ను యథావిధిగా నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు ఓటర్లకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. నూతనంగా ఓటు హక్కు లభించిన యువతీ, యువకులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను గట్టి బందోబస్తు మధ్య నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రానికి తరలించారు. ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, హుజూర్‌నగర్ సీఐ చలమందరాజు పోలింగ్ సరళిని నిరంతరం పర్యవేక్షించారు.

### కోదాడలో 75.15 శాతం..

కోదాడటౌన్ : కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం ఐదున్నర గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభం కాగా అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించాయి. విషయం తెలుసుకున్న ఆర్డీఓ ఇంజినీర్ల సాయంతో వాటిని సరి చేయించారు. నియోజకవర్గంలో ఉదయం 9 గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగగా ఆతర్వాత ఊపందుకుంది. ఎన్నికల అధికారులు ఓటర్లను చైతన్య పరిచేందుకు యువ మోడల్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 75.15 శాతం పోలైనట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు.

### కోదాడలో ఓటేసిన మంత్రి ఉత్తమ్ దంపతులు

కోదాడటౌన్ : పట్టణంలోని 182 పోలింగ్ బూత్‌లో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి తన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### కరివిరాలలో ఓటేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం

నడిగూడెం : మండలంలోని కరివిరాలలోని పోలింగ్ కేంద్రంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### అసత్య పోస్టులు పెట్టిన వ్యక్తి అరెస్ట్

చివ్వెంల : మండలంలోని గుంజలూరులోని ఎన్నికల కేంద్రం వద్ద అల్లర్లు జరుగుతున్నాయని, ఇరువర్గాల వారు రాళ్లు రువ్వుకుంటున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన ఓ ఆకతాయి సామాజిక మాధ్యమాల్లో అసత్య పోస్టులు పెట్టాడు. దాంతో అతడిని అదుపులోకి తీసుకుని సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.


తిరుమలగిరి : మాలిపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ దంపతులు


తుంగతుర్తి: తూర్పుగూడెంలో ఓటు వేసి సిరాగుర్తు చూపిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జా దీపికాయుగంధర్‌రావు


ఓటుహక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు దంపతులు


మోతెలో ఓటుహక్కు వినియోగించుకునేందుకు బారులు దీరిన ఓటర్లు


తిరుమలగిరి : అనంతారంలో ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయారాములు



నాగారం గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీటీసీ కడియం ఇందిరా పరమేశ్వర్


నేరేడుచర్ల మండలం మేడారం పోలింగ్ కేంద్రం వద్ద బారులు దీరిన ఓటర్లు


నడిగూడెం : కరివిరాలలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య


కోదాడలోని సీసీరెడ్డి కాన్వెంట్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న కోదాడ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ


చింతలపాలెంలో వృద్ధురాలిని ఓటు వేసేందుకు వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది


నాగారం : ఫణిగిరిలో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ శోభన్‌బాబు దంపతులు


నాగారంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ కూరం మణి, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల


కోదాడ సీసీఆర్ విద్యాలయంలో బారులు తీరిన ఓటర్లు



పేటలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎస్పీ రాహుల్ హెగ్డే, ట్రైనీ ఐపీఎస్ రాజేశ్ మీనా


సూర్యాపేటలో ఓటుహక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



గరిడేపల్లిలో ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రం వద్ద అధికారులు, సిబ్బంది


చింతలపాలెం : దొండపాడులో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్


కోదాడ టౌన్ : తమ్మరలో ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల


హుజూర్‌నగర్ : ఓటు హక్కును వినియోగించుకున్న ముస్లిం మహిళలు


హుజూర్‌నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనారవి


కోదాడ రూరల్ : గుడిబండలో ఓటు వేసిన మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి




మోతె : ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీటీసీ పుల్లారావు, ఎంపీపీ ముప్పాని ఆశ


సూర్యాపేటలో ఓటు వేసిన మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి


చివ్వెంల : కుడకుడలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య దంపతులు


సూర్యాపేటలో ఓటు వేసిన జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక


సూర్యాపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన పటేల్ రమేశ్‌రెడ్డి


హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలో ఓటు వేసేందుకు బారుదీరిన ఓటర్లు

## హైవేపై బారులుదీరిన వాహనాలు

చౌటుప్పల్, మే 13 : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా 65వ జాతీయ రహదారిపై సోమవారం వాహనాలు బారులుదీరాయి. ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రజలు ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లి తిరిగి పట్నం బాట పట్టడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ వైపు వాహనాలు అధిక సంఖ్యలో వెళ్లాయి. అందులో అత్యధికంగా కార్లు ఉన్నాయి.


చౌటుప్పల్ పట్టణంలో 65వ జాతీయ రహదారిపై బారులుదీరిన వాహనాలు

### సూర్యాపేట నియోజకవర్గంలో ఓటింగ్ సరళి

| సమయం | ఓటు వేసినవారి సంఖ్య | శాతం |
|---|---|---|
| 7 నుంచి 9 | 25,751 | 10.55 |
| 9నుంచి 11 | 65,656 | 26.90 |
| 11 నుంచి 1 | 1,18,762 | 48.65 |
| 1నుంచి 3 | 1,44,527 | 59.20 |
| 3నుంచి 5 | 1,68,321 | 68.95 |
| ముగిసేవరకు | 178214 | 73 |

### సింగారంలో రీ పోలింగ్ నిర్వహించాలని ఫిర్యాదు

రాజాపేట, మే 13 : యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని సింగారం గ్రామంలో రీ పోలింగ్ నిర్వహించాలని బీజేపీ నాయకులు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. గ్రామంలోని 86వ పోలింగ్ బూత్‌లో ఈవీఎంపై చేతి గుర్తు వద్ద మార్కర్ గుర్తు ఉన్నదని, దానిపై ఓటు వేయాలని బయట కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారని బీజేపీ నాయకులు ఆందోళన చేశారు. సదరు బూత్‌లో రీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. దాంతో మధ్యాహ్నం 2:50 నుంచి 3:30 గంటల వరకు 40 నిమిషాలపాటు పోలింగ్ నిలిచిపోయింది. సంతకం కోసం వృద్ధుల బొటన వేలుకు పెట్టిన సిరా మరకలు ఈవీఎంపై పడ్డాయని గుర్తించిన అధికారి దానిని తుడిపి వేయడంతో పోలింగ్ యాధావిధిగా కొనసాగింది.


ఆత్మకూర్.ఎస్ : పోలింగ్ కేంద్రం వద్ద బారులు దీరిన ఓటర్లు


అర్వపల్లి : పర్సాయపల్లిలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ప్రజలు